సాక్షి
పశ్చిమగోదావరి
మంగళవారం । 24 । జనవరి । 2023



వెండి కానుక సమర్పణ

పాలకొల్లు సెంట్రల్: ఎర్రవంతెన వద్ద శ్రీకృష్ణ ఆలయంలో స్వామి వెండికవచం నిమిత్తం తాడినాడ ప్రభాకర్, జయలక్ష్మి దంపతులు 850 గ్రాముల వెండిని అందజేశారు.



చీరకు వెండి బహూకరణ

తాడేపల్లిగూడెం రూరల్: శ్రీముత్యాలమ్మ వెండి చీర కోసం పెంటపాడు మండలం దర్శిపర్రుకు చెందిన హుండీ లెక్కింపు సేవా మహిళలు కిలో వెండిని సమకూర్చారు.



బంగారం సమర్పణ

భీమవరం(ప్రకాశంచౌక్): ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ కిరీటానికి పట్టణానికి చెందిన రామాయణం సత్యనారాయణ దంపతులు 4 గ్రాముల బంగారం అందించారు.

చకచకా హెల్త్ క్లినిక్‌లు

- గ్రామాల్లో అందుబాటులోకి వైద్యసేవలు
- ప్రతి క్లినిక్‌కు అదనంగా రూ. 3.30 లక్షలు మంజూరు
- మొత్తం 706 వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ మంజూరు
- రెండు జిల్లాలో 185 భవన నిర్మాణాలు పూర్తి



వైఎస్సార్ హెల్త్ క్లినిక్

సాక్షిప్రతినిధి, ఏలూరు: పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం గ్రామాల్లో చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో భవనాలు పూర్తికాగా.. మరికొన్ని చోట్ల పురోగతిలో ఉన్నాయి. ప్రతి గ్రామంలో వైద్యులు అందుబాటులో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు శ్రీకారం చుట్టింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో హెల్త్ క్లినిక్‌ల కోసం శాశ్వత భవన నిర్మాణాలు చకచకా సాగుతున్నాయి. రెండు జిల్లాల్లో కలిపి 706 క్లినిక్‌లు రూ.146.84 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రెండు జిల్లాల్లో 105 భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. నిర్మాణాలు వేగంగా చేసేందుకు ఒక్కొక్క క్లినిక్‌కు అదనంగా రూ.3.30 లక్షలు మంజూరు చేశారు.

ఒక్కో భవనానికి రూ. 20.80 లక్షల మంజూరు

ప్రతి గ్రామంలో ఇప్పటికే సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వం మెరుగైన సేవలు అందిస్తుంది. ప్రజలకు వైద్యం సైతం అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. దీనిలో భాగంగా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తుంది. ఏలూరు జిల్లాలో 482 గ్రామీణ వైద్యశాలలు అవసరంకాగా 430 హెల్త్ క్లినిక్‌లకు నూతనంగా భవనాలు మంజూరు చేసింది. తొలుత ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.17.50 లక్షలు కేటాయించగా తాజాగా రూ.3.50 లక్షలు అదనంగా కేటాయించింది. ఒక్కొక్క భవనం రూ. 20.80 లక్షలతో నిర్మించనున్నారు. ఏలూరు జిల్లాలో రూ. 89.44 కోట్లతో 430 క్లినిక్‌ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 346 హెల్త్‌క్లినిక్‌లు అవసరం కాగా 276 నూతన భవనాలను మంజూరు చేసింది. మిగిలిన గ్రామీణ వైద్యశాలలకు సొంత భవనాలు ఉండటంతో ప్రస్తుతం మంజూరు చేసిన భవనాలకు రూ.17.50 లక్షలు చొప్పున కేటాయించి భవన నిర్మాణాలు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటుంది. రూ.17.50 లక్షలకు మరో 3.50 లక్షలు అదనంగా నిధులను కేటాయించి అన్ని వసతులతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లను రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

త్వరతగతిన పూర్తి చేసేందుకు చర్యలు :

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏలూరు జిల్లాలో 430 భవనాలు మంజూరుకాగా వాటిలో ఇప్పటికే 80 భవనాలు పూర్తయ్యాయి. మిగిలిన భవనాలు సగం మేర నిర్మాణం పూర్తయ్యాయి. త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 105 భవనాలు పూర్తి కాగా 176 భవనాలు వివిధ దశల్లో నిర్మాణమవుతున్నాయి. ప్రజలకు వైద్యసేవలు అందించే ఈ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు వె.ప్రసన్న వెంకటేష్, పి.ప్రశాంతిలు వైద్యశాఖకు, పంచాయితీరాజ్‌శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

అందుబాటులో రక్తపరీక్షలు, మందులు

ఈ క్లినిక్‌లలో 14 రకాల రక్తపరీక్షలు, 67 రకాల మందులు, బీఎస్సీ నర్సింగ్ చేసిన సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశాలు అందుబాటులో ఉంటారు. గ్రామీణ ప్రజలకు వైద్యం భారం కాకుండా గ్రామస్థాయిలోనే పూర్తి వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. గతంలో ఈ గ్రామీణ వైద్యశాలలు కేవలం మందులు అందించేందుకు మాత్రమే ఉపయోగపడేవి. ప్రస్తుతం నూతన భవనాలు సమకూర్చడంతో పాటుగా ఆయా భవనాలకు ఆధునిక హంగులు కల్పించారు. వివిధ రకాల వైద్యసేవలను అందిస్తూ పల్లె ప్రజలకు సంపూర్ణ వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా వైద్యశాలల్లో బాలింతలు, గర్భవతులకు ప్రత్యేక వైద్య సదుపాయాలు అందిస్తూ వారి ఆరోగ్యానికి గ్రామ స్థాయిలోనే భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు.

వైద్యం భారం కాకూడదనే లక్ష్యంతో..



గ్రామీణ ప్రజలకు వైద్యం భారం కాకుండా ఉండేందుకు వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు ఎంతో ఉపయోగపడతాయి. వైద్యం పొందాలంటే దూరం వెళ్ళే అవసరం లేకుండానే వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.

– డీ.మహేశ్వరరావు, వైద్యారోగ్యశాఖాధికారి, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామీణులకు అందుబాటులోకి వైద్యం



వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ల ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్యం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. 14 రకాల రక్త పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు వైద్య సిబ్బంది సైతం గ్రామంలోనే ప్రజలకు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. గ్రామాల్లో ప్రజలకు వైద్యం భారం కాకుండా, దూరం కాకుండా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్యాన్ని గ్రామంలోనే అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– నాగేశ్వరరావు, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి, ఏలూరు జిల్లా

చిరస్మరణీయుడు సుభాష్ చంద్రబోస్



నేతాజీ నగర్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మాట్లాడుతున్న ఉపముఖ్యమంతి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం (టీఓసీ): భారతదేశం గర్వించదగ్గ వ్యక్తిగా, నిరంతర స్మరణీయుడైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని యువత తప్పక తెలుసుకోవాలని ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ శివారు నేతాజీ నగర్‌లో సోమవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత నేతాజీ విగ్రహానికి, చిత్ర పటానికి కొట్టు సత్యనారాయణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు తాతా శ్రీనివాస్‌రావు పర్యవేక్షించగా భారతం శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ భారతీయుల సత్తా ప్రపంచానికి చాటి చెప్పిన వీరుడుగా బోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏ ఒక్కరికో చెందిన వ్యక్తిగా బోస్‌ను చూడకూడదని, బోస్ అందరివాడని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తులలో నేతాజీ చిరస్మరణీయుడు అన్నారు. క్రమం తప్పకుండా బోస్ జయంతిని నిర్వహిస్తున్న నేతాజీ నగర్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులకు అభినందనలు తెలిపారు. బీవీఆర్ వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు, ముప్పిడి సంపత్ కుమార్, మిద్దే ఆదినారాయణ, వట్టి బుజ్జి, మారిశెట్టి సుబ్బారావు, చీకటిమిల్లి మంగరాజు, పాటే నాగేశ్వరరావు, సుభాషిణి, వర్తనపల్లి కాశీ, నేతాజీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

పర్వతారోహకుడికి ఆర్థిక సాయం



దాసుకు సాయం అందజేస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పోడూరు: పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన పర్వతారోహకుడు గోగుల మండ దాసుకు మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు రూ.1.5 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. దాసు ఎవరెస్టు శిఖరం అధిరోహించేందుకు శిక్షణ తీసుకుంటున్నాడు. ఈ శిక్షణ నిమిత్తం ఖర్చుల కోసం తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు రూ.1.5 లక్షల సాయం అందజేశారు. పర్వతారోహకుడు దాసు ఇటీవలే కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాడు. ఆ పర్వతాధిరోహణకు కూడా ఎమ్మెల్యే సాయం చేశారు. ప్రభుత్వం నుంచి కూడా ప్రోత్సాహం అందించేలా కృషి చేస్తానని శ్రీరంగనాథరాజు హామీ ఇచ్చారు. దాసుకు సాయం పట్ల మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్య వరప్రసాద్, పెనుమదం సొసైటీ చైర్మన్ కొర్రపాటి వీరాస్వామి, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు బళ్ల రాజశేఖర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా పెద్దింట్లమ్మ జాతర



పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద రాట(కర్ర)ను పాతుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతరను వైభవోపేతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. అమ్మవారి ఆలయం వద్ద జాతర పనుల అంకురార్పణలో భాగంగా పందిరి రాట(కర్ర)ను సోమవారం ఆయన పాతారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దేవాలయం వద్ద అనివేటి మండపాన్ని దాతల సాయంతో నిర్మిస్తున్నామన్నారు. ఈవో కెవి.గోపాలరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 21 నుంచి మార్చి 7వ తేదీ వరకు అమ్మవారి జాతర జరుగుతుందన్నారు. జాతరలో ప్రధాన ఘట్టమైన శ్రీ పార్వతీ సమేత, జలదుర్గా అమ్మవారి కల్యాణోత్సవం మార్చి 3న జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీలు వెల్ఫేర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్‌పర్సన్ సైదు గాయత్రీ సంతోషి, ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ళ బేబీ, ఎంపీటీసీ నరేష్, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

బేస్‌లైన్ సర్వే పూర్తిచేయాలి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

భీమవరం(ప్రకాశం చౌక్): వలంటీర్లు బేస్‌లైన్ సర్వే కచ్చితంగా పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై సోమ వారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పూర్తి అవగాహనతో పనిచేయాలని, డేటా రూపొందించేటప్పుడు వలంటీర్ బేస్ లైన్ సర్వే ఆధారంగా డేటా ఉండాలని కలెక్టర్ సూచించారు. నవరత్నాలతో లింకైన ఇండికేటర్స్ డేటా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ముఖ్యంగా హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, లా అండ్ ఆర్డర్ ఉన్నాయని వీటి ద్వారా అమలు చేసే వివిధ పథకాలు పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేయాలని సూచించారు. బడిఈడు పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఎప్పటికప్పుడు పౌష్టికాహారం అందించడంతోపాటు, సంబంధిత మందులను రోజుకు రెండుసార్లు చొప్పున అందజేసేలా చూడాలన్నారు. రక్తహీనతను చాలా సాధారణంగా తీసుకోవద్దని సూచించారు. ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహించిన రక్త పరీక్షల వివరాలను రికార్డులలో నమోదు చేసి, ప్రతి నెల హెచ్చుతగ్గులను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు వ్యక్తిగత పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో సిపిఓ కే.శ్రీనివాసరావు, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి అప్పారావు పాల్గొన్నారు.

చిరస్థాయిగా నిలిచేలా జగనన్న పాలన



పెదఅమిరం గ్రామంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న పీవీఎల్

కాళ్ల: రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామంలో సుమారు 230 మందికి ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీవీఎల్ చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పరిపాలన సాగిస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చేరువవుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం అందించిన ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో పేద వాడి భవిష్యత్తు తీర్చిదిద్దుతున్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి ఉంటారన్నారు. పెదఅమిరం గ్రామ ప్రజలకు గ్రామంలో స్థలాలు ఇచ్చేందుకు స్థల సేకరణ చేసినప్పటికీ దొరకలేదన్నారు. దీంతో ప్రభుత్వం కోలనపల్లి గ్రామంలో క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజుకు చెందిన భూమిని కొనుగోలు చేసి ఇచ్చినట్లు గుర్తు చేశారు. దీనిపై కొందరు కోర్టుకెళ్లటంతో ఆలస్యం అయిందన్నారు. కోర్టు సమస్య పరిష్కారం కావడంతో అర్హులైన ప్రజలకు ఇళ్ల పట్టాలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి మహిళ బాగా ఆలోచించి ఎవరి పాలనలో పేద ప్రజలకు మేలు జరుగుతుందో గ్రహించాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని ప్రతి మహిళ గుర్తించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పేద వాడి ఇంటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు ఉపసర్పంచ్ జవ్వాది కిషోర్, జవ్వాది సత్యనారాయణ, సరాబు ముఖేష్, పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

త్వరలో గృహ సారథుల నియామకం

- ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం
- ప్రతీ 50 గృహాలకు ముగ్గురు గృహ సారథులు



తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా 5.40 లక్షల మంది గృహ సారథుల్ని నియమిస్తున్నామని, ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లతో గృహ సారథుల నియామకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సమాచారాన్ని నేరుగా ప్రతీ ఇంటికి నిమిషాల వ్యవధిలోనే చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతీ 50 గృహాల పరిధిలో ముగ్గురు గృహ సారథులు ఉంటారన్నారు. వీరిలో ఇద్దరు పురుషులు, ఒక మహిళను నియమించనున్నట్టు తెలిపారు. వీరంతా పార్టీపరంగా పనిచేస్తారని, వారికి బీమా సదుపాయం కల్పిస్తామన్నారు. గృహ సారథులకు పార్టీపరంగా తగినంత ప్రోత్సాహం ఉంటుందని స్పష్టం చేశారు. ఏ క్లస్టర్‌కు సంబంధించిన వ్యక్తిని ఆ క్లస్టర్‌లోనే గృహసారథులుగా నియమించాలని సూచించారు.

27 నాటికి పూర్తి చేయాలి

ప్రభుత్వం అందించిన సమాచారాన్ని మండల కన్వీనర్ల నుంచి సచివాలయ కన్వీనర్లకు, సచివాలయ కన్వీనర్ల నుంచి వలంటీర్లు, గృహసారథులకు చేరవేయాలన్నారు. గృహసారథులు ఆ సమాచారాన్ని ఇంటింటికి చేరవేయాల్సి ఉందన్నారు. వీరిపై ఎలాంటి అజమాయిషీ ఉండదన్నారు. రాబోయే ఎన్నికల్లో వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ పదవులకు పోటీ చేయాలంటే గృహసారథుల సహకారం అవసరమన్నారు. గృహసారథులను జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే తొలగించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల 27 నాటికి పూర్తి చేయాలన్నారు. ఎన్నికలకు ముందే అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తాడేపల్లిగూడెం పట్టణానికి కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు, విజయలక్ష్మి, గూడెం మండలానికి సంబంధించి ముప్పిడి సంపత్ కుమార్, వెలిశెట్టి నరేంద్రకుమార్, పొనుకుమాటి శేషులత, పెంటపాడు మండలానికి కై గాల శ్రీనివాస్, మైలవరపు సుబ్బారాయుడు (పెదబాబు), ఎంపీపీ దాసరి హైమావతిలను సచివాలయ కన్వీనర్లుగా నియమించినట్లు ప్రకటించారు.

సమావేశంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీలు పొనుకుమాటి శేషులత, దాసరి హైమావతి, వైస్ ఎంపీపీలు సూర్పని రామకృష్ణ, కట్టా రంగబాబు, జిల్లా కార్యదర్శి గుండుమోగుల బలుసులురావు, పట్టణ పార్టీ కార్యదర్శి చింతకాయల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్‌లు గుండుమోగుల సాంబయ్య, జడ్డు హరిబాబు, గుమ్మళ్ళ తాతారావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ జామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేది ఉత్సవాలకు ఏర్పాట్లపై సమీక్ష

నరసాపురం రూరల్: అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వార్షిక దివ్య తిరుకల్యాణ మహోత్సవాల్లో భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని నరసాపురం సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ అన్నారు. అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించే ఉత్సవాల సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఆలయ అధికారులు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పోలీస్ తదితర శాఖల అధికారులతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ మందిరంలో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. కల్యాణ మహోత్సవ వేడుకలు ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. శాఖల వారీగా సమీక్షించి యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకుని జిల్లాకు, సబ్ కలెక్టర్‌కు నివేదికలు అందజేయాలన్నారు. ఈ నెల 31న స్వామివారి కల్యాణం, ఫిబ్రవరి 1న రథోత్సవం, ఫిబ్రవరి 5న పౌర్ణమి, సముద్రస్నానం, 6న తెప్పోత్సవాలు నిర్వహిస్తారన్నారు. అనధికార పంట్లు, బోట్లు రాకపోకలు సాగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. రేవుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్టీసీ 60 బస్సు సర్వీసులు నడుపుతుందని వివరించారు.

హైదరాబాద్ వెళ్లి ఈకేవైసీ చేసిన వలంటీర్



సుబ్బలక్ష్మి చేత ఈకేవైసీ చేయిస్తున్న వలంటీర్ చిరంజీవి

పాలకోడేరు: రాష్ట్రంలోని వలంటీర్ల సేవలు జిల్లాలు, రాష్ట్రాలు కూడా దాటి వారి ప్రాధాన్యతను చాటిచెబుతున్నాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా శ్రమకోర్చి మరీ వలంటీర్లు సేవలందిస్తున్నారు. తద్వారా తమ విలువను చాటిచెబుతున్నారు. తాజాగా ఓ వలంటీర్ హైదరాబాద్ వెళ్లి మరీ ఓ మహిళకు ఈకేవైసీ చేసిన ఘటన దీనికి తాజా ఉదాహరణ. పాలకోడేరు మండలం మోగల్లు గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మి కంటి వైద్య చికిత్స కోసం ఇటీవల హైదరాబాద్ వెళ్లారు. అక్కడ ఆపరేషన్ అనంతరం రెండు రోజులకోసారి రావాలని చెప్పడంతో సమీప బంధువుల ఇంట్లో ఉంటున్నారు. ఆమె ఈబీసీ నేస్తం పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. దానికి సంబంధించి సుబ్బలక్ష్మి ఈకేవైసీ చేయాల్సి ఉంటుంది. వలంటీర్ బొర్రా చిరంజీవి ఉమా మహేష్ జోక్యం చేసుకుని ఆదివారం వెళ్లి ఈకేవైసీ చేయించుకున్నాడు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజల కోసం ఇలాంటి సేవలు అందించినవారు ఒక్క జగనన్న తప్ప ఇంకెవ్వరూ లేరని ఆమె సంతోషం వ్యక్తం చేసింది. జగన్‌మోహన్‌రెడ్డికి దీర్ఘాయుష్షు కలగాలని మనసారా దీవించింది.

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి



నరసాపురంలో స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

నరసాపురం: స్పందనలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో స్పందన పోర్టల్‌లో చేసుకున్న దరఖాస్తులను 24 గంటలలోగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపాలన్నారు. స్పందనలో తీసుకువచ్చిన దరఖాస్తును స్వీకరించే సమయంలోను సమస్య పరిష్కరించిన తరువాత తప్పని సరిగా ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా భూసమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, హౌసింగ్, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా సంక్షేమం తదితర సమస్యలు పరిష్కరించాలంటూ 85 అర్జీలు అందాయని సంబంధిత శాఖ అధికారులు త్వరతగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జేవీ మురళీ, సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జేఈఈ మెయిన్స్ పరీక్షలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నేటి నుంచి ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జేఈఈ మెయిన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1 వరకూ ఈ పరీక్షలు కొనసాగుతాయి. ప్రతీ రోజూ ఉదయం 9 నుంచి 12 గంటల వరకూ తొలి సెషన్, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మలి సెషన్‌లో ఈ పరీక్షలు జరుగనున్నాయి. వీటి కోసం ఏలూరు జిల్లాలో ఒక కేంద్రం, పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు కేంద్రాలు ఎంపిక చేశారు. ఏలూరు జిల్లాకు సంబంధించి ఏలూరులోని సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతీ రోజూ 145 మంది విద్యార్థులను కేటాయించారు. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 220 మందిని, శశి ఇంజనీరింగ్ కళాశాలలో 100 మందిని కేటాయించారు. భీమవరంలోని డీఎన్ఆర్ కళాశాలలో రోజుకు 100 మంది ఉదయం, సాయంత్రం పరీక్షలు రాయనున్నారు.

ప్రాణాలకు రక్ష.. శిరస్త్రాణం



హెల్మెట్ వాడకంతో రోడ్డు ప్రమాదాల్లో మరణాలు నివారించవచ్చని ఎస్పీ యు.రవిప్రకాష్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం భీమవరం పట్టణంలోని జుపూడి కేశవరావు మునిసిపల్ పాఠశాల వద్ద హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాల్ని వివరించడానికి ఏర్పాటుచేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. హెల్మెట్ ధరించి మోటారు సైకిల్ నడుపుతూ వాహనదారులకు అవగాహన కల్పించారు.

– సాక్షి, భీమవరం

క్లుప్తంగా

పాలకొల్లు చిత్రానికి గోల్డెన్ అవార్డు



అవార్డుకు ఎంపికైన పాలకొల్లు గోపురం చిత్రం



చిత్రకారుడు శ్రీనివాస్

పాలకొల్లు సెంట్రల్: కోనసీమ చిత్రకళా పరిషత్ అమలాపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ చిత్రకళా పోటీల్లో పాలకొల్లు చిత్రాలకు అవార్డులు వచ్చాయి. పట్టణానికి చెందిన చిత్రకారుడు కడలి శ్రీనివాస్ గీసిన పాలకొల్లు గోపురం చిత్రానికి చిత్రరత్న గోల్డెన్ అవార్డు, పట్టణ వపా బాపు ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకుడు దొంగ రామకృష్ణ గీసిన బుల్స్ చిత్రానికి భారత చిత్రకళారత్న అవార్డులు అందుకున్నారు. కడలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం అమలాపురంలో జరిగిన ఈ పోటీల్లో అనేక మంది పాలకొల్లు చిత్రాలకు ఆకర్షితులయ్యారన్నారు. ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు చేతులమీదుగా అవార్డు అందుకున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిత్రకళలో పాలకొల్లు కీర్తిని ఇనుమడింపజేశారని విజేతలకు అభినందనలు తెలిపారు. కోనసీమ చిత్రకళా పరిషత్ అధ్యక్షులు కొరసాల సీతారామయ్య, జీఎస్ఎన్, కొసనా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరస్తు.. కల్యాణమస్తు





● 25 నుంచి పెళ్లి ముహూర్తాలు ప్రారంభం ● ఈ ఏడాదిలో 104 ముహూర్తాలు

భీమవరం (ప్రకాశం చౌక్): ఈ ఏడాది శుభకార్యాలకు మంచి తరుణం. ప్రస్తుతం తెలుగు సంవత్సరాది శుభకృత్ నామ సంవత్సరం నడుస్తోంది. మార్చి నుంచి శోభకృత్ నామ సంవత్సరం ప్రారంభమవుతుండడంతో అంతా శుభం కలగనుంది. అధిక సంఖ్యలో పెళ్లి ముహూర్తాలు ఉండడంతో కల్యాణ నామ సంవత్సరంగా ఈ ఏడాదిని చెప్పవచ్చు. ఏప్రిల్ నెలలో గురుమూఢమి, జూలై నెలలో ఆషాఢం, అధిక శ్రావణం కావడంతో ఈ ఏడాది ఈ రెండు నెలల మినహా మిగిలిన 10 నెల ల్లో 104 పెళ్లి ముహూర్తులు ఉండడం విశేషం. గడిచిన మూడేళ్లతో పోల్చితే ఈ ఏడాది పెళ్లి ముహూర్తాలు అధికంగా ఉన్నాయి. ఏడాదంతా భాజాభంత్రీల మోత మోగనున్నాయి. పెళ్లిళ్లతోపాటు గృహప్రవేశాలు తదితర శుభకార్యలకూ మూహూర్తులు ఉన్నాయి.

25 నుంచి ముహూర్తాలు ప్రారంభం

ఈనెల 25 తేదీ నుంచి పెళ్లిళ్ల ముహూర్తాలు ప్రారంభమవుతున్నాయి. ఈనెలలో 4, ఫిబ్రవరి 12, మార్చి 13, మే 16, జూన్ 7, ఆగస్టు 8, సెప్టెంబర్ 6, అక్టోబర్ 10, నవంబరు 14, డిసెంబర్‌లో 14 ముహూర్తాలు ఉన్నాయి. ఏప్రిల్, జూలై నెలల్లో ముహూర్తాలు లేవు.

జోరుగా వ్యాపారాలు

జిల్లాలోని కల్యాణ మండపాలు, పంక్షన్ హాల్స్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. వీటిని పెళ్లిళ్లకు నెల నుంచి రెండు నెలల బుక్ చేసుకుంటున్నారు. దీంతో వ్యాపారం జోరుగా సాగుతోంది. భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నర్సాపురం పట్టణాల్లోని సంపన్నులు తమ ఇంట పెళ్లిళ్లకు ఖరీదైన పంక్షన్ హాల్స్‌ను బుక్ చేసుకుంటున్నారు. దుస్తులు, బంగారం, కిరణా వ్యాపారాలకు మూడు పువ్వులు, ఆరుకాయలు అన్నట్లుగా వ్యాపారం సాగుతోంది. లైటింగ్, డైకరేషన్, షామియన, టైలర్స్, వాయిద్యా కళాకారులు, బ్రహ్మణులు, రజకులు, నాయీబ్రహ్మణులు, వంట మేస్త్రీలు, పువ్వులు, పెయింటర్స్, ఫొటోగ్రాఫర్స్, ట్రావెల్స్ తదితరులు అందరికీ మంచి ఉపాధి లభించనుంది.



భీమవరంలో పెళ్లి దుస్తుల కొనుగోలు దారులతో సందడిగా ఉన్న బట్టల షాపు

పుణ్య క్షేత్రాల్లో ముందస్తు రిజర్వేషన్లు

జిల్లాలోని పలు పుణ్య క్షేత్రాల్లో వివాహాల నిర్వహణకు ముందుగా ఆలయ ప్రదేశాలను రిజర్వేషన్ చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ద్వారాకతిరుమల, పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు పంచారామక్షేత్రాలు, భీమవరం, కాళ్లకూరు, తణుకు వెంకటేశ్వరస్వామి దేవస్థానాలు, భీమవరం భీమేశ్వరస్వామి, నర్సాపురం, ఆచంట, తాడేపల్లిగూడెం, యలమంచిలి, పెనుగొండ తదితర ప్రాంతాల్లో ప్రముఖ దేవస్థానాల్లో పెళ్లిళ్లు ఎక్కువగా నిర్వహిస్తుంటారు. మొక్కుబడి ఉన్నవారంతా ఆలయాల్లోనే పెళ్లిళ్లు నిర్వహిస్తుంటారు.



ముహూర్తాల తేదీలివీ..

జనవరి	: 25, 26, 27, 28
ఫిబ్రవరి	: 1,8,9,10,11,12,15,16,22,23,24,25
మార్చి	: 1,5,8,9,10,11,15,17,18, 22,23,24,26
మే	: 3,4,5,6,7,8,10,11,12,13,21,26,27,28,30,31
జూన్	: 1,3,7,8,9,10,11
ఆగస్టు	: 19,20,22,24,26,29,30,31
సెప్టెంబర్	: 1,2,3,6,7,8
అక్టోబర్	: 18,19,20,21,22,24,25,26,27,31
నంబరు	: 1,2,8,9,16,17,18,19,22,23,24,25,28,29
డిసెంబర్	: 3,5,6,7,8,14,15,16,17,19,20,21,24,31

ఈ ఏడాది ముహూర్తాలు ఎక్కువే



గడిచిన మూడేళ్లతో పోల్చితే ఈఏడాది పెళ్లిళ్ల ముహూర్తాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఏడాది రెండు నెలల మినహా మిగిలిన 10 నెలల్లో ప్రతి నెలా ముహూర్తాలు ఉన్నాయి. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఈ ఏడాదంతా శుభపరిణామమే. ప్రస్తుతం తెలుగు సంవత్సరాది శుభకృత్ నామ సంవత్సరం నడుస్తోంది. మార్చి నుంచి శోభకృత్ నామ సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ తెలుగు ఏడాది కూడా అన్ని శుభకార్యాలకూ అనువైనది.

– లింగాల సూర్యప్రసాద్, ఘనపాఠి, భీమవరం పంచారామక్షేత్రం అస్థాన వేదపండితులు

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

గృహ నిర్మాణ శాఖ ఎండీ లక్ష్మీషా



పెదపాడు మండలంలో జగనన్న కాలనీలో వసతులను పరిశీలిస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ లక్ష్మీషా

పెదపాడు : ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా ఆదేశించారు. సోమవారం ఆమె జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ టి.వేణుగోపాల్‌తో కలిసి పెదపాడు మండలం అప్పనవీడు, ఏపూరు, కలపర్రు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మీషా మాట్లాడుతూ నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా పట్టాలు పొందిన లబ్ధిదారులంతా ఇళ్లు నిర్మించుకునేలా చైతన్య పరచాలన్నారు. ఉగాది నాటికి జిల్లాలో నిర్దేశించిన 26 వేల ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంతవరకు 14 వేల ఇళ్లనిర్మాణం పూర్తి చేశారని, మిగిలిన 12 వేల ఇళ్లు మార్చి 20వ తేదీ లోపు పూర్తిచేయాలని అన్నారు. కాలనీల్లో అప్రోచ్ రోడ్లు, విద్యుత్ సౌకర్యం, రుణ సదుపాయం వంటి అంశాల్లో ఎక్కడా సమన్వయం లోపం లేకుండా అధికారులు సమష్టిగా ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ టి.వేణుగోపాల్, గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

■ తణుకు ఇరగవరం రోడ్ కొమరవరం, దినకర స్పిన్నింగ్‌మిల్ ఎదురుగా వాసవీనగర్‌లో 100, 110, 120, 150, 202 చ॥గ॥లలో ఉన్న గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం. ఫోన్: 98855 00118, 98664 38104 [V-1711]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1197726]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2284]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786665]

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999 [B-6045]

MARRIAGE BUREAU

■ 20 సం॥లుగా ఎన్నో వందల వివాహ సంబంధములు కుదిర్చిన రాష్ట్రంలో అగ్రగామి సంస్థ. వధూవరుల వివాహ సంబంధాలకై సంప్ర॥ శ్రీచౌదరి, RJY. ✆ : 89775 36399 [R-887]

Wanted

■ **Wanted Admin & Accountant CC TV Alarm Technicians. Qly: Degreee, ITI, Diploma. E-mail:** bhanu@dollarmart.in ✆ 88852 45677 [B-1197897]

■ ప్రముఖ హోంకేర్ ఏజెన్సీలో ఉపాధి అవకాశం. ఇంటిపని, వంట లేదా ఓల్డ్ ఏజ్, చిన్న పిల్లలకు ఆయా పనులు చేయు స్త్రీలు 20-45 సం॥లలోపు వారు కావలెను. జీతం, ఉచిత భోజన వసతి ✆ 88855 06477 [B-786744]

■ నూజివీడు దగ్గరలోని గొల్లపల్లిలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు, సూపర్ వైజర్స్, హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. సంప్ర ✆ 93982 42639, 90149 89827 [B-786743]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776043]

■ ఏలూరు స్థానిక బుద్ధ పార్కు వద్ద మా సంస్థ నందు జాబ్ చేయుటకు లేడీ క్యాషియర్ కావలెను. పనివేళలు: **4 AM to 11 AM** అనుభవం గలవారు మాత్రమే. ✆ 8008133316 [G-1054]

■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F Caretaker కావలెను. జీతం: 16-18 వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్స్ గలవు. 9381848549 / 6300813664 [G-350]

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. మా కంపెనీ Messageను Forword చేయుటకు, అర్హత: 10th, వారంవారం ఆదాయం. ఫోన్ 91547 89259 [G-357]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190556]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ. 18k. ఏజెంట్ కమీషన్ 3k. ఫోన్ : 9640259988, 9640198899. [H-786821]

■ Vij శ్రీనిధి హోంకేర్ నందు పనికి ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ / పు॥లు కావలెను, జీతం : 13-50k, రూం+మీల్స్, ఫోన్ : 9515019926, 7989776351. [HA-10818]

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను, ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr. Q:5th-Degree, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995374999 [HA-899]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జయజయ వాసవీ నమో నమః

● 102 కలశలతో పెనుగొండలో గ్రామోత్సవం
● తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచీ హాజరైన భక్తులు, మాధారులు



అలంకరణలో శాంతిధాంలోని వాసవీ మాత



వాసవీ హోమం నిర్వహిస్తున్న మాలధారులు



102 కలశలతో గ్రామోత్సవం

పెనుగొండ: వాసవీ మాలధారులు, భక్తుల జై వాసవీ.. జైజై వాసవీ.. ఓం నమోః వాసవాంబయ నమః నామస్మరణతో పెనుగొండ హోరెత్తింది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత వాసవీ కన్యకపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని పెనుగొండ నగరేశ్వర మహిషాసురమర్ధని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాసవీ యువజన సంఘం, వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో బజారు రామాలయం నుంచి వందలాది మంది వాసవీ దీక్షాధారులు, భక్తులు 102 కలశలతో చిన్నారులు వెండిపల్లకిపై వాసవీ మాత ఆలయం వరకు అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. వాసవీ మాతకు భక్తులు పసుపు నీళ్లు జిమ్ముతూ, మంగళ హరతులు పడుతూ స్వాగతం పలికారు. యువజన సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించుకున్నారు.

తొలిసారిగా బొప్పడాలు

నగరేశ్వర మహిషాసురమర్ధని వాసవీ ఆలయంలో తొలిసారి బొప్పడాలు తీయడం దర్శనం ఇచ్చాయి. ఆలయ ప్రాంగాణంలో భక్తులు మొక్కుబడులు తీర్చుకొని తలనీలాలు సమర్పించడం విశేషం.

దీక్షల విరమణ

నగరేశ్వర స్వామికి, మహిషాసురమర్ధని, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు అభిషేకాలు కనుల పండుగగా నిర్వహించారు. తమిళనాడు, కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 700 మంది దీక్షదారులు ఆలయ ప్రాంగాణంలో వాసవీ హోమం నిర్వహించి దీక్షను విరమించారు. ఆలయంలో వేద పండితులు రామడుగుల నరసింహమూర్తి 102 హోమక్రతవులు నిర్వహించి దీక్షాదారులతో పూర్ణాహుతి సమర్పించి దీక్షను విరమింపజేశారు. భక్తులకు ఆలయంలోని నిత్యాన్నదానం, ఆలయం వెలుపల వాసవీ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఎన్‌వీ రమణమూర్తి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోట్ల రామకృష్ణ మోహనరావు, ఆలయ ఈఓ జీఎస్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



వెండి పల్లకిపై అమ్మవారికి గ్రామోత్సవం

వాసవీ శాంతి థాంలో

అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతిథాంలో వాసవీ ఆత్మార్పణ దినోత్సవం వైభవంగా నిర్వహించారు. ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ గోవిందరాజు దంపతులు గోపూజ నిర్వహించారు. 102 రుషీ గోత్రమందిరంలో 90 అడుగుల పంచలోహ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మరకత శిల వాసవీ మాతకు అభిషేకాలు చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చి పీఠాధిపతులు వాసవీ మాతకు నీరాజనం పలికారు. శాంతిథాంలో మాలధారులు దీక్ష విరమణ చేశారు. దీపోత్సవం, తెప్పోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. రాత్రి అమ్మవారి ఆలయం వద్ద భక్తులు నిప్పుల గుండం తొక్కారు.

పేదల సంక్షేమం.. సీఎం జగన్ ధ్యేయం



ఆకివీడు : మండలంలోని దుంపగడప గ్రామంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు మండలం వరిధనంలో వృద్ధుడికి పథకాల బ్రోచర్ అందజేస్తున్న జెడ్పీచైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్

శ్రీ సాంబసదాశివ స్వామి దేవాలయం
అయ్యవారి రుద్రవరం (గ్రా), మండవల్లి (మం), ఏలూరు జిల్లా.

e-Procurement Tender
NIT NO.CQE/477/2022-49 Dt: 14-10-2022

దేవాలయ పునఃనిర్మాణము, శ్రీ రాజేశ్వరీ అమ్మవారి దేవాలయ పునఃనిర్మాణము, శ్రీ వినాయక స్వామి దేవాలయం పునఃనిర్మాణము, ధ్వజస్తంభం పునఃప్రతిష్టాపన, ముఖమండపం నిర్మాణము, ప్రహరీగోడ పునః నిర్మాణము మొదలగు పనుల కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు **https://tender.apeprocurement.gov.in.** వెబ్‌సైట్ చూడగలరు.

Sd/- Executive Officer

కేసులపై సత్వర చర్యలు తీసుకోవాలి



స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారుతో మాట్లాడుతున్న ఎస్పీ రవిప్రకాష్

సాక్షి, భీమవరం: స్పందనలో వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం విచారణ చేసి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ యు.రవిప్రకాష్ ఆదేశించారు. సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో జిల్లా నలుమూలల నుంచి 10 మంది బాధితులు తమ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఫిర్యాదుల్లో ఎక్కవగా వరకట్నం వేధింపులు, సరిహద్దుల గొడవలు, సివిల్ వివాదలున్నాయి. తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన మహిళ తన ఇంటి ముందు నివసించే యజమానులు ఇబ్బంది పెడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. పాలకోడేరుకు చెందిన మహిళ గ్రామానికి చెందిన వ్యక్తులు తన ఇంటి కాగితాలు తీసుకొని ఇవ్వడం లేదని, ఆ కాగితాలు ఇప్పించాలని కోరారు. భీమవరం ఒన్ టౌన్‌కు చెందిన ఒక వ్యక్తి తాను బ్యాంకు లోన్ కోసం వెళితే కులం పేరుతో దుశించారని, తనకు న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదులను పరిశీలించి సత్వరం న్యాయం చేయాలని సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను ఫోన్‌లో ఎస్పీ రవిప్రకాష్ ఆదేశించారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

పెంటపాడు: అలంపురం వద్ద సోమవారం మిడ్‌లెవెల్ కాలువలో పడి వ్యక్తి మృతి చెందినట్టు పెంటపాడు ఎస్సై జి.సత్యనారాయణ తెలిపారు. అలంపురం గ్రామానికి చెందిన అబోతుల సత్యం (57) తన గేదెలను మేపి ఊరిచివర కృష్ణాయపాలెం రోడ్డులో కాలువలో కడుగుతుండగా తలతిరిగి కాలువలో తూలిపడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఇతనిని రోడ్డున పోయేవారు గమనించి పైకితీశారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. సత్యం భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఏఎస్సై కొప్పిశెట్టి సత్యనారాయణ కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

పోలీసులనూ వదలని ఫేక్ న్యూస్

నూజివీడు: రాజకీయ వర్గాలు ఇప్పటి వరకు ఒకరిపై ఒకరు అనుచిత పోస్టింగ్‌లు పెట్టుకుంటుండగా.. తాజాగా ఫేక్ ఐడీ గాళ్లు ఇప్పుడు పోలీసు అధికారులను వదలడం లేదు. నూజివీడు రూరల్ సీఐ ఆర్ అంకబాబు తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడంటూ సోమవారం ఫేస్‌బుక్‌లో ఫేక్ ఐడీ నుంచి పోస్టింగ్ పెట్టడంతో పోలీసు వర్గాలు తీవ్ర కలవరానికి గురయ్యాయి. బాబూ కిరణ్ పేరుతో ఫేసుబుక్‌లో పెట్టిన ఈ పోస్టుపై పోలీసులు విచారిస్తున్నారు. దీనిపై సీఐ మాట్లాడుతూ ఫేసుబుక్‌లో పెట్టిన ఫేక్ పోస్టింగ్, అనుచిత పోస్టింగ్‌పై విచారణ చేస్తున్నామని, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఇలాంటి ఫేక్ పోస్టింగ్‌లలో నిజమెంతో తెలుసుకోకుండా వాట్సాప్ గ్రూప్‌ల్లో పోస్టు చేసిన వారిపైనా చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కేసును సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

ఆగిరిపల్లి : బాలికను ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎస్.చంటిబాబు సోమవారం తెలిపారు. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన నలుకుర్తి రామకృష్ణ అలియాస్ చింటూ అనే వ్యక్తి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ నెల 20న రామకృష్ణ బాలిక ఇంట్లోకి ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె కేకలు వేసిందన్నారు. దీంతో రామకృష్ణ అక్కడి నుంచి పారిపోయాడన్నారు. దీనిపై బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తుచేసి రామకృష్ణను అరెస్టు చేసి నూజివీడు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు.

ముద్దాయిలకు రిమాండ్

చింతలపూడి : చింతలపూడిలో పొలం తగాదా కేసులో ముద్దాయిలు పొది లి కృష్ణ, కొమ్ము వెంకాయమ్మ, యోహాను అరెస్ట్ చేసి కోర్టులో సోమవారం హాజరు పర్చగా జూనియర్ సివిల్ జడ్జి రిమాండ్ విధించినట్లు ఎస్సై డి.హరికృష్ణ తెలిపారు. అదే విధంగా మైనర్ బాలికను అపహరించిన కేసులో నిందితుడు ఉనుకూరి అశోక్‌కు కోర్టు రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
D.No.2-15-25/6,P.P.Road,TATA Motors Building 1st Floor, Opp MRF Tyres,Narasimha Puram, Bhimavaram - 634202

NOTIFICATION

No. P.Admn/Recruitment/1/2022 Dt.23.01.2023

Applications are invited from the interested and eligible candidates for recruitment of Two (02) Accountants Gr.III posts on contract basis initially for a period of (01) year which may be extended for a further period depending upon the necessity. The selected candidates are required to work in the Office of the District Civil Supplies Manager, APSCSCL, Bhimavaram. The requirements for the posts are as follows:

Educational Qualifications	CA/CMA-Semi qualified i.e Inter pass with Computer Skils
Experience	2years experience in relevant field.(Preference will be give for experience in Government departments and organizations)
Maximum Age	General candidates: 35 years Reserved candidates:40 years
Consolidated monthly remuneration	Rs.30,000/-
Works to be attended	Stock accounts,Reconciliation of accounts, Payments to various stakeholders and GST & IT, works in Accounts Package, Audit and Finalisation of accounts.

The selection will be on the basis of merit in qualifying examination, additional qualifications and experience. Non-local candidates will be considered only when local cadidates are not available. Roster system will be followed in selection. There will be no Interviews.

Interested cadidates may apply by sending their applications by Registered Post or submit in person together with copies of educational qualifications, additional qualifications, experience certificate, certificate for proof. for date of birth, caste certificate and study certificates from 4th to 10th on or before 5.00PM on **02.02.2023.** The applications shall be sent / handed over to the District Civil Supplies Manager at the address mentioned above. The selected candidates will be intimated on their mobile phone, e-mail and through post.

Sd/- **Sri J.V.Murali**
JOINT COLLECTOR & EO ED
APSCSCL.W.G.DIST.

క్లుప్తంగా

భారీ అన్నసమారాధన


శ్రీదేవి మహంకాళమ్మ అమ్మవారు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని కొబ్బరితోట శ్రీదేవి మహంకాళమ్మ తల్లి వార్షిక జాతర మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన జరిగింది. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందరరావు ప్రారంభించారు. ఆలయం వద్ద రాత్రి మోహన్ ఆర్కెస్ట్రా నిర్వహించారు. ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమాలను నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు యెగ్గిన నాగబాబు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు


పొట్ల సురేష్

తణుకు అర్బన్: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కాలపరిమితిని మరో 10 సంవత్సరాలు పొడిగించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆల్ ఇండియా పూలే అంబేడ్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది పొట్ల సురేష్ అన్నారు. ఎస్సీఎస్టీ సబ్ నిధులపై ఇటీవల తలెత్తుతున్న అపోహలకు చెక్ పెడుతూ పదేళ్లపాటు పొడిగించిన ముఖ్యమంత్రి దళిత పక్షపాతిగా నిలిచారని తెలిపారు.

రూరల్ ఎస్సైగా వీరభద్రరావు బాధ్యతల స్వీకరణ


ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వీరభద్రరావు

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం రూరల్ ఎస్సైగా వీ.ఎస్.వీరభద్రరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ఎన్.శ్రీనివాసరావు వీఆర్‌కు వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో వీరభద్రరావు నియమితులయ్యారు. ఈయన గతంలో ఆకివీడు, భీమడోలు, అత్తిలి పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా పనిచేశారు.

ఓటుహక్కు ప్రాధాన్యత గుర్తించాలి


పెంటపాడులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో శ్రీనివాస్

పెంటపాడు: ఓటుహక్కు ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎంఈవో ఎం. శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు ఎస్వీపీఎస్ హిందూ హైస్కూల్లో సోమవారం విద్యార్థులకు ఓటుహక్కుపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శిపర్రు జెడ్పీస్కూలుకు చెందిన దుర్గాభవాని, మీనవల్లూరు జెడ్పీ స్కూలుకు చెందిన జాహ్నవి, పరిమెళ్ల జెడ్పీస్కూలుకు చెందిన త్రినాథ్‌లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్వీపీ రాఘవాచార్యులు, ఉపాధ్యాయులు కుదుళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల దేశ వ్యాప్త సమ్మె ఈ నెల 27వ తేదీన శుక్రవారం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీవీ సూర్యనారాయణ తెలిపారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయం వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరి ఈ సమ్మెకు ప్రధాన కారణమని తెలిపారు. బ్యాంకు, యూనియన్ల మధ్య అనేక చర్చలు జరిగాయని, అయితే అమలు జరపాల్సిన యాజమాన్యమే ఒప్పందాలను ఉల్లంఘించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.ఏడుకొండలు, కన్వీనర్ ఎస్.ఎస్.ప్రసాద్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అల్లూరి సీతారామరాజు నాటకం

భీమవరం (ప్రకాశం చౌక్) : శ్రీమావుళ్లమ్మ అమ్మవారి 59వ వార్షిక మహోత్సవాల్లో సోమవారం సాయంత్రం 5 గంటలకు శ్రీశ్రీ మావుళ్లమ్మ, సూర్యోదయ ఆర్ట్స్ భీమవరం వారిచే ప్రదర్శించిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు నాటకం ప్రేక్షులను రంజింపచేసింది. రాత్రి 8 గంటలకు సత్య ఆర్కెస్ట్రా అత్తిలి వారి సినీ సంగీత విభావరి అలరించింది. కార్యక్రమంలో నీరుల్లికూరగాయ పండ్ల వర్తక సంఘం, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఉత్సవాల్లో నేడు

శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి 59వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు హరికథ, రాత్రి 7 గంటలకు పంచరత్నములు నాటకం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నవరత్నాలతో అన్ని వర్గాలకూ ప్రయోజనం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- కడియద్ద గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం


కడియద్ద గ్రామంలో వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలతో అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతుందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని కడియద్ద గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. మన బడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ప్రతి పిల్లవాడు చదువుకోవాలనే ఆకాంక్షతో అమ్మ ఒడి పథకాన్ని తీసుకొచ్చారని, నేడు తమ పిల్లల్ని చదివించడానికి తల్లిదండ్రులు ఆసక్తి కనబరుస్తున్నానన్నారు. ఇంటిలో పిల్లలు చదువుకుంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. తద్వారా విద్యాపరంగా రాష్ట్రం, దేశం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. అలాగే, రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నాణ్యతతో అందించడం జరుగుతుందన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీని అందిస్తుందన్నారు. గతంలో రైతులు తమ పంట అధిక వర్షాల బారిన పడితే బీమా ఉంటేనే గాని పరిహారం వచ్చేది కాదన్నారు. నేడు పంటల బీమాను సైతం ప్రభుత్వమే రైతుల తరపున చేయిస్తుందన్నారు. దీంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో పరిహారం అందుతుందన్నారు. రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. వైఎస్సార్ బాటలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పదడుగులు ముందుకేసి సంక్షేమ పాలనను అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ 19 ఏళ్ల గడుస్తున్నా నేటికీ అమలవుతోందని, ఈ ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. అయితే, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాదయాత్ర ఒక ఫ్యాషన్‌గా మారిందని ఎద్దేవా చేశారు. పాదయాత్ర అనేది మనం ప్రజలకు ఏం చేయగలమనేది చెప్పాలన్నారు. లోకేష్ పాదయాత్రలో ప్రజలకు ఏం చేస్తామని చెబుతారని ప్రశ్నించారు. తన తండ్రి మాదిరిగా హామీలను తుంగలో తొక్కుతారా ? అని నిలదీశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుంటే చూసి ఓర్వలేక పాదయాత్ర పేరిట ప్రజల్ని మోసగించాలని చూస్తున్నారన్నారు. సీఎం జగన్ నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఇటువంటి పాలనను మరలా గెలిపించుకోవాలని ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, డ్రెయినేజీ వంటి సమస్యల పరిష్కారానికి అధికారులకు తగు సూచనలు చేశారు. తొలుత రూ.40లక్షలు విలువైన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పొనుకుమాటి శేషులత, సర్పంచ్‌లు యాతం కోటీశ్వరి, రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీలు సూర్పని రామకృష్ణ, కట్టా రంగబాబు, ఎమ్పీటీసీ దారపురెడ్డి దుర్గాదేవి, మార్లపూడి సుబ్బారావు, తహసీల్దార్ వైకేవీ.అప్పారావు, ఎంపీడీవో ఎం.వెంకటేష్, పంచాయతీ రాజ్ డీఈ వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, పీఆర్ ఏఈ జి.పవన్‌కుమార్, పంచాయతీ ఈవో పి.శేషుబాబు, టి.పవన్‌కుమార్, మండల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, పరిమి వెంకటేశ్వరరావు (భూపయ్య), పాకనాటి తాతాజీ, దారపురెడ్డి శ్రీనివాస్, యాతం బూరయ్య, కొండుబోయిన కృపావరం, వెలిశెట్టి నరేంద్రకుమార్, కొల్లా విజయలక్ష్మికుమారి, బొద్దాని శ్రీనివాస్, కారింకి వీర్రాజు, గట్టిం సాంబయ్య, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సేవలకు రూ. 50వేల విరాళం


సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు రూ. 50 వేల చెక్కును అందజేస్తున్న సుబ్బారావు

తణుకు టౌన్: తణుకు బ్యాంక్ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సంఘ సభ్యుడు, సీనియర్ సిటిజన్ అలుమోలు సుబ్బారావు రూ. 50 వేలు విరాళం అందజేసినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ కరుణాకర్ చౌదరి, కేవీ సత్యనారాయణలు తెలిపారు. సోమవారం బ్యాంక్ కాలనీలో అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ హుస్సేన్ అహ్మద్, అధ్యక్షుడు ఏ కరుణాకర్ చౌదరి చేతుల మీదుగా విరాళానికి సంబంధించిన రూ. 50 వేల చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోశాధికారి ఆర్జి భాస్కరరావు, సభ్యులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చేసే డ్రైవింగ్ సురక్షితం


తణుకు ఆర్టీసీ డిపో సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ


తణుకులో వాహనాలకు రేడియం స్టిక్కర్లు అతికిస్తున్న ఎంవీఐ సంజీవ్‌కుమార్


మాట్లాడుతున్న ఎంవీఐ డీఎస్ఎస్ నాయక్

తణుకు అర్బన్: ఏకాగ్రతతో చేసే డ్రైవింగ్ ఎంతో సురక్షితమని తణుకు పట్టణ సీఐ ముత్యాల సత్యనారాయణ, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కుమార్ అన్నారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా తణుకు ఆర్టీసీ డిపోలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. మానవ తప్పిదాల కారణంగా అధికశాతం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉదయాన్నే డ్రైవర్లు తమ బస్సులను పూర్తి స్థాయిలో పరీక్షించిన అనంతరం ఆయా బస్సులతో డిపో నుంచి బస్టాండ్‌లోకి రావాలని సూచించారు. డిపో మేనేజరు పీఎస్ఎం సత్యనారాయణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సై వి.శ్రీనివాస్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజరు పి.ధనమ్మ, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

తణుకు: రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని తణుకు రవాణాశాఖ యూనిట్ కార్యాలయం పరిధిలో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులకు ఎంవీఐ జి.సంజీవ్‌కుమార్ అవగాహన కల్పించారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలకు ముందు, వెనుక కచ్చితంగా రేడియం రెట్రో రిఫ్లెక్టివ్ టేపులు అతికించి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎంవీ 104 పాటించని వాహనదారులకు రేడియం స్టిక్కర్లు అతికించారు. రేడియం స్టిక్కర్లు కారణంగా రాత్రి సమయంలో దృశ్యమానతను మెరుగు పర్చుతాయని చెప్పారు. మొత్తం 45 టిప్పర్లు, ట్రాక్టర్లు, మినీ గూడ్స్ వాహనాలు, ఆటోలకు ఈ స్టిక్కర్లను అతించామని తెలిపారు.

వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో బస్సు డ్రైవర్లుకు అవగాహన

తాడేపల్లిగూడెం (టీఓసీ): రహదారి భద్రత వారోత్సవాలు 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నందున సోమవారం తాడేపల్లిగూడెం ప్రాంతీయ రహణా యూనిట్ కార్యాలయం ఎంవీఐ డీఎస్ఎస్ నాయక్ ఆధ్వర్యంలో వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో బస్సు డ్రైవర్లుకు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వెల్లడించారు. సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

26న పాతూరులో నూతన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని పాతూరులోని రామాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన ఆలయాన్ని నిర్మించేందుకు ఈ నెల 26వ తేదీన గురువారం ఉదయం శంకుస్థాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు కర్రి సీతారామయ్య వెల్లడించారు. శంకుస్థాపన అనంతరం కొవ్వూరు గాయత్రి పీఠం నిర్వాహకులు తల్లాప్రగడ రామకృష్ణశాస్త్రీచే రామతత్వ ప్రవచనం ఉంటుందని వివరించారు. భక్తులు హాజరుకావాలని కోరారు.

వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ పూజలు


వాసవీ అమ్మవారి ఆలయంలో కలశ పూజలో భక్తులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ పూజలు సోమవారం వాసవీ కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో ఆర్యవైశ్య మహిళా సంఘం, వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. 108 కలశాలతో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, లలితా పారాయణం, 108 సుహాసిని పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని విశేష అలంకరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మండవల్లి చెన్నా నాగేంద్ర, ఆలయ కార్యదర్శి ఆలపాటి కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

P.Venugopala Chowdary, Advocate,
Tadepalligudem, Cell : 93469 60767

బహిరంగ ప్రకటన

P.Venugopala Chowdary, Advocate,
Tadepalligudem, Cell : 93469 60767

బహిరంగ ప్రకటన

P.Venugopala Chowdary, Advocate,
Tadepalligudem, Cell : 93469 60767

ఎమ్మెల్యే రంగరాజును కలిసిన వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ నాయకులు


ఎల్.అగ్రహారంలో ఎమ్మెల్యే రంగరాజును కలిసిన పార్టీ లీగల్ సెల్ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు (రంగరాజు)ను సోమవారం తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ డి.వి.రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంగరాజుకు ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రంగరాజు మాట్లాడుతూ త్వరలోనే నియోజకవర్గాల వారీగా పార్టీ లీగల్ సెల్ కమిటీలను ఏర్పాటు చేయాలని న్యాయవాదులకు సూచించారు. న్యాయపరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు బి.అశోక్‌బాబు, నియోజకవర్గ నాయకుడు హరిదాసుల రవీంద్రకుమార్, గోపాలరావు, ఉండి నియోజకవర్గ లీగల్ సెల్ నాయకుడు కె.సుందరకుమార్, భీమవరం లీగల్ సెల్ నాయకుడు మల్లేష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

26న వీరంపాలెంలో సామూహిక అక్షరాభ్యాసాలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని వీరంపాలెం శైవ క్షేత్రంలో వేంచేసియున్న శ్రీమేధాసరస్వతీ అమ్మవారి ప్రాంగణంలో ఈ నెల 26వ తేదిన వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్టు ఆలయ వ్యవస్థాపకుడు గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 4 గంటల నుంచి లక్ష్మీగణపతి, దక్షిణామూర్తి, చండీ, గాయత్రీ, మహా సరస్వతీ హోమాలు నిర్వహించనున్నట్టు వివరించారు. అక్షరాభ్యాసాలు చేయించుకునే వారు గంట ముందుగా రావాలని తెలిపారు.

హస్త కళలతో మహిళలకు ఉపాధి అవకాశాలు



సమావేశంలో మాట్లాడుతున్న హస్తకళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మీ

తణుకు టౌన్: హస్త కళలను ఆదరించడం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హస్త కళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మీ చెప్పారు. సోమవారం తణుకులోని సురాజ్య భవన్‌లో రెండు రోజుల పాటు విద్యార్థులకు, మహిళలకు స్కిల్ డవలప్‌మెట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే అవగాహనా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్‌లపై 50 నుంచి 90 రోజుల పాటు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీన పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు, సురాజ్య భవన్‌లో మహిళలకు వివిధ శిక్షణా కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, సౌత్ ఇండియా బ్యాంక్ మేనేజర్ వైశాలి, హస్తకళల అభివృద్ధి శాఖా అధికారి సువర్చల, షెడ్ డైరెక్టర్ పీడీ సుధీర్ కుమార్, డీఆర్‌డీఏ ఏపీడీ ఏ రామకృష్ణ, అన్నపూర్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అలుసులమ్మ అమ్మ వారి దేవాలయము
కృష్ణాపురం గ్రామం, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమగోదావరిజిల్లా
e-Procurement Tender
NIT No. COE/1295/2022-12 Date: 29.12.2022
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https:// tender.apeprocurement. gov.in వెబ్ సైట్‌ను చూడగలరు.
ఇట్లు: ధర్మకర్త

ఆంధ్రప్రదేశ్ - దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ మదన గోపాల స్వామి వారి దేవస్థానం
బల్లిపాడు గ్రామం - అత్తిలి మండలం-పశ్చిమగోదావరిజిల్లా
శ్రీ స్వామి వారి కళ్యాణ నిర్వహణ పనులు నిమిత్తము సీల్డు టెండరు కం బహిరంగ వేలం ప్రకటన
బల్లిపాడు   ధనుమూరి వెంకన్నబాబు   చందక దారబాబు
తే.ది. 23-01-2023   ధర్మకర్త   గ్రేడ్ 1 కార్యనిర్వహణాధికారి

స్వాతంత్ర్య పోరాట కీర్తి నేతాజీ


గాంధీ మండపం వద్ద నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న యూత్ సభ్యులు

తణుకు టౌన్: స్వాతంత్ర్య పోరాటంలో అసమానమైన తెగువ ప్రదర్శించి దేశానికి స్వేచ్ఛా వాయువులు వచ్చేందుకు కీలకంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ పనిచేశారని తణుకు ఎస్సీఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం కృష్ణ సాయి పేర్కొన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు బోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బోస్ స్థాపించిన ఐఎన్ఏ, ఆజాద్ హింద్ ఫౌజ్‌ల గురించి, ఆయన చేసి సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమాల్లో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వశిష్ట లియో క్లబ్ సభ్యులు హౌసింగ్ బోర్డు కాలనీలోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మాధురి, కార్యదర్శి సంపత్, అంబికా, అమృత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మండపం వద్ద:

స్థానిక గాంధీ మండపం వద్ద పాతూరు యూత్ ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో దాట్ల జగన్నాథరాజు, కర్రి సత్యనారాయణ, నీలం సురేష్, మల్లుల విజయ్, మెరుగు రాజగోపాల్, గొర్ల మహరాజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డ్రైయిన్‌లో పడిన ఆవును పైకి తీసిన ఫైర్ సిబ్బంది


డ్రైయినేజీ నుంచి తీసి వైద్య సహకారం అందిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో తాలూకా ఆఫీస్ సెంటర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్ వద్ద కె.ఎన్.రోడ్డు డ్రైయినేజీలో ఆదివారం సాయంత్రం ఒక ఆవు పడిపోయి అక్కడే ఉండిపోయింది. ఆ ఆవును ఎవరూ పట్టించుకోలేదు. సోమవారం ఉదయం అమ్మనాన్న సేవా సంస్థ తరుపున వర్రే సర్వేశ్వరరావు, అధ్యక్షుడు వర్రే కోటేశ్వరరావులు గుర్తించి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సకాలంలో స్పందించిన ఫైర్ ఆఫీసర్ రామారావు తన సిబ్బందితో డ్రైయిన్‌లో పడిన ఆవును బయటకు తీశారు. ఆవుకు ఆహారం ఇచ్చి వైద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో వికాస్ తరంగిణి సభ్యులు పీఆర్‌కే కుమార్, కోఆర్డినేటర్ పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గో రక్షణ దళం సభ్యులు గోశాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి


తణుకులో కస్టమర్స్ మీట్‌లో మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ డీజీఎం సీతారామారావు

తణుకు టౌన్: బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ సేవలు పెరిగి స్మార్ట్ ఫోన్‌లో చాలా సేవలు అందుబాటులోకి వచ్చాయని, అయితే ఓటీపీ ఇతర బ్యాంక్ ఖాతాల నెంబర్లు, పాస్‌వర్డ్‌లను సిబ్బంది ఎవరూ ఫోన్ చేసి అడగరని అటువంటి సైబర్ నేరగాళ్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా వుండాలని యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.సీతారామారావు చెప్పారు. సోమవారం తణుకు చిట్టూరి హెరిటేజ్‌లో నిర్వహించిన యూనియన్ బ్యాంక్ కస్టమర్స్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యాపారమైన ఉన్నతమైన చదువులు లేకపోయినా విజయవంతంగా నడపవచ్చన్నారు. ప్రతి ఖాతాదారుడు, సంస్థ తన వ్యాపారంలో ఫీడ్ బ్యాక్‌తోనే అభివృద్ధి సాధించవచ్చన్నారు. వ్యాపారంలో తమ ఖర్చులను తగ్గించుకోవడం ద్వారానే సంస్థలు లాభాలు ఆర్జించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డీజీఎం బీ కృష్ణన్, గౌతమీ సాల్వెంట్ జీఎం కె నాగరాజు పాల్గొన్నారు.

ట్రక్కును ఢీకొట్టిన కారు

ఆకివీడు : చినకాపవరం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు సోమవారం ఢీకొట్టింది. గ్రామానికి చెందిన జవ్వాది నాగరాజు, చెన్నంశెట్టి మహంకాళి కారుపై పెదకాపవరం వైపు వెళ్లుతుండగా అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగింది. ఇద్దరికీ స్వల్పగాయాలయ్యాయి.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం: 90102 23729, 90100 68395, 63097 62918
తణుకు: 90108 43311, 90100 51493
Office mail : tpgadvt@gmail.com



అమ్మకు ఆరోగ్యం బాగోలేకపోతే..
కూతురు అమ్మకు అమ్మ అవుతుంది.
నాన్న మనసుకు కష్టం కలిగితే..
కూతురు చేయి ఓదార్పు అవుతుంది.
ఈ పదేళ్లలో ప్రభుత్వాలు, ప్రజలలోనూ
బాలికలకు సంబంధించిన సమస్యలపై శ్రద్ధ పెరిగింది.
ప్రపంచ వేదికపై బాలికలు తమ గళాన్ని వినిపించడానికి
మరిన్ని అవకాశాలు పెరిగాయి.
అయినప్పటికీ, బాలికల హక్కులపై
అవగాహన పరిమితంగానే ఉంది.
బాలికలు తమ సామర్థ్యాన్ని నెరవేర్చుకోవడానికి
సమాజంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు
వారి అడుగులకు మరింత ఊతాన్ని ఇవ్వాల్సిన తరుణమిది.
'నేషనల్ గర్ల్ చైల్డ్ డే' సందర్భంగా
ఈ విషయంపై దృష్టి సారిద్దాం..

నేషనల్ గర్ల్ చైల్డ్ డే

ఒక్క చిరునవ్వు... కోటి కాంతులు

'కూతుళ్ళే మన భవిష్యత్తు' అనే మాటని మన ప్రధాని నరేంద్రమోదీ వివిధ సందర్భాలలో చెప్పడం పదే పదే విన్నాం. వివిధ రంగాలలో మహిళల విజయాలను గుర్తిస్తున్నాం. ఆడపిల్లల సాధికారతకు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం. అయినా 'ఆమె' పురోగతికి కుటుంబం, సమాజం చేయాల్సిన కృషి ఎంతో ఉంది.

కుటుంబంలో స్కీమ్స్

ఒకప్పుడు కూతురు ఇంటి గుండె మీద కుంపటి. ఇప్పుడు కుటుంబ సమస్యలను ఓ దరిచేర్చగల చుక్కాని. అందుకే పుట్టేది ఆడపిల్లైనా, మగపిల్లవాడైనా 'సరే' అనే దిశకు కుటుంబం చేరుకుందనే చెప్పాలి. కానీ, 'ఆమె' పెరుగుదలలో ఇంటి నుంచే ఎన్నో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. అందుకు తల్లితండ్రులే అమ్మాయిలను ప్రోత్సహించడానికి స్కీమ్స్ పెడుతుండాలి. ఆమె కలలకు, ఆశయాలకు మద్దతునివ్వాలి. ఎలాంటి సమస్య అయినా 'పరువు' అనే భయంతో కాకుండా బలమైన వెన్నుగా నిలవాలి.

డిజిటల్ జనరేషన్, అవర్ జనరేషన్

ఈ నినాదం ఇప్పుడు బాలికలకు అత్యవసరమైనది. డిజిటల్ యుగంలో 'ఆమె'కు వాటి వినియోగంలోనూ పూర్తి అవగాహన అవసరం. ఇప్పటికే అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిలు డిజిటల్ పరికరాల వాడకంలో వెనకంజలో ఉన్నట్టు ప్రపంచవ్యాప్త అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. డిజిటల్ మాధ్యమం ద్వారా అమ్మాయిలను ప్రభావంతంగా మార్చే మానవ ఆసక్తి కథనాలు, బ్లాగ్‌లు, వీడియోలు, రీసోర్సింగ్ చేసే స్ఫూర్తిదాయకమైన నెట్‌వర్క్‌లు, సంస్థల గురించి తెలుసుకునే అవకాశాలను కల్పించాలి.

చట్టం.. హక్కులు

సమాజంలో ధైర్యంగా, శక్తిమంతంగా ఎదిగేందుకు ఆమె చుట్టూ ఉన్న రక్షణ, న్యాయ వ్యవస్థల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఇందుకు కుటుంబంతోపాటు ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనది.

నాయకత్వాన్ని పెంచుదాం

అవగాహన 'ఆమె'కు అవకాశాలను విస్తృతం చేస్తుంది. నాయకత్వాన్ని ఎంచుకునేలా ఎదగాలంటే ..

▸ మన ప్రాంతంలోని అమ్మాయిలను వెనక్కి నెట్టివేసే అంశాల గురించి అవగాహన పెంపొందించడంలో, వాటిని పరిష్కరించడంలో ముందుండాలి. ▸ బాలికలకు అందాల్సిన సేవలను మరింతగా బలోపేతం చేయాలి. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా వారి నాయకత్వం, చర్యలు, ప్రభావాన్ని సమష్టిగా విస్తరింపజేయాలి. ▸ ప్రపంచవ్యాప్తంగా బాలికలు లింగ అసమానత, వివక్షకు గురవుతున్నారనేది వాస్తవం. ఇవి బాలికలను ప్రతిచోటా వెనకడుగు వేయిస్తున్నాయి. అందుకే లైంగిక వేధింపులు, హింస, అసమానతలు, హక్కుల గురించి అవగాహన కల్పించడంలో వెనకంజ వేయకూడదు. ▸ విద్య, ఆరోగ్యం, పోషకాహార ప్రాముఖ్యతలను తెలియజేయడమే కాదు వాటిని అందించడంలోనూ ముందంజలో ఉండాలి. ▸ అమ్మాయిలు తమలోని ప్రతిభను కనబరచడమే కాకుండా పూర్తి స్వేచ్ఛతో జీవించే అవకాశాన్ని కల్పించాలి. ▸ చాలా ప్రాంతాలలో అమ్మాయిలను త్వరగా పెళ్లి చేసుకోమని బలవంతం చేయడం లేదు. అయినా, ఎలాంటి హింస జరిగినా ఆడపిల్లలకు తమ గొంతు వినిపించే హక్కు ఉంది. ఈ విషయాన్ని వారికి తప్పక తెలియజేయాలి. ▸ రోల్ మోడల్స్‌గా ఉన్నవారిని బాలికలకు పరిచయం చేయిస్తూ ఉండాలి. బాలికా నాయకత్వం పట్ల ప్రజలలో అవగాహనను పెంచాలి. ▸ అలజడులు, వలసలు, ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో సామాజిక సహాయ సేవలను పొందుతున్నప్పుడు బాలికలు అనుభవించే అసమానతలను పరిష్కరించడానికి అధికారులు, విధాన నిర్ణేతలు మరింతగా దృష్టి సారించాలి.

ఒక ఆడపిల్ల తన స్వచ్ఛమైన చిరునవ్వుతో ఇంటిని ప్రకాశవంతం చేస్తుంది. జీవితాన్ని ఎలా గడపాలో నేర్పేది ఆమె. కుటుంబంలో ప్రతి ఒక్కరినీ ప్రేమలో పడేలా చేసే స్వచ్ఛమైన ఆత్మ. కాబట్టి ప్రతి ఇంటినీ తన నిస్వార్థ ప్రేమతో, ప్రకాశంతమైన కాంతితో నింపే ఆమె భవిష్యత్తును ఉజ్వలం చేద్దాం. సమాజంలో సమానమైన అవకాశాలను కల్పించడానికి ప్రయత్నిద్దాం.

బాల్య ముద్రలు

ఆ నీలి రంగు గౌను

బాల్యం మళ్లీ దొరకని
సీతాకోకచిలుక.
బాల్యం మనిషికి
తన అమలిన రూపాన్ని చూపే అద్దం.
బాల్యాన్ని తలుచుకోని వారు ఉండరు.
బాల్యం ఏర్పరిచే గాఢమైన ముద్రలే
మనిషి భవిష్యత్తు ప్రయాణాన్ని
ప్రభావితం చేస్తాయి.
'నా గురించి నేను
రాసుకోవాలనుకున్నప్పుడు
ఎన్ని సినిమాలు చేశాను,
ఎవరితో సినిమాలు చేశాను
రాయాలనిపించ లేదు.
నా బాల్యం గురించే రాసుకోవాలనిపించింది'
అంది నటి దీప్తి నావల్.
'జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్'లో పాల్గొన్న ఆమె
తన పుస్తకం 'ఏ కంట్రీ కాల్డ్ చైల్డ్‌హుడ్'
గురించి మాట్లాడింది.
బాల్య జ్ఞాపకాలు పంచుకుంది.



'నాకు ఊహ తెలిశాక వచ్చే మొదటి జ్ఞాపకం... ఒక రోజు సాయంత్రం మా ఇంట్లో అమ్మ లేదు. జేజిని అడిగితే ఉత్తికే సినిమాకెళ్లిందిలే అంది. అమృత్‌సర్‌లో మా ఇల్లు హాల్ బజార్‌లో ఉండేది. సినిమా హాలు మా ఇంటి దగ్గరే. నేను ఇంట్లో నుంచి బయటకు గెంతి అమ్మ దగ్గరకు వెళతాను అని సినిమా హాలు వైపు పరిగెత్తాను. నాకు బాగా గుర్తు. అప్పుడు గాలి దుమారం రేగింది. వీధిలో చెత్త పైకి రేగింది. షాపులు దుమ్ముతో నిండిపోయాయి. నేను మాత్రం హాలు వైపు పరిగెడుతూనే ఉన్నాను. నా వెనుక మా జేజి. ఆ గాలిలో అర్థమయ్యీ కాక ఎటు వెళ్లేదాన్నోగాని మా జేజి గబుక్కున నన్ను జవురుకొని ఇంటికి తీసుకెళ్లింది. తీసుకెళ్లాక ఆమె అన్న మాట– మంచి ఇంటి ఆడపిల్లలు సినిమా కు వెళ్లకూడదమ్మా అని. ఏ ముహూర్తాన ఆమె ఆ మాట అన్నదో (నవ్వు). నా జీవితం మొత్తం సినిమాల్లోనే గడిచింది'....

> ఇందిరాగాంధీ 1966 జనవరి 24న దేశానికి మొదటి మహిళా ప్రధానమంత్రి అయ్యారు. అందుకే ప్రభుత్వం ఈ రోజుని జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకోవడానికి ప్రత్యేకంగా ఎంచుకుంది. భారత ప్రభుత్వం 2008లో ఆడపిల్ల పట్ల సమాజంలో చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జనవరి 24ని జాతీయ బాలికా దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది.

●●●

'సినిమాల్లో నేను ఎన్నో కాస్ట్యూమ్స్ తొడుక్కుని ఉంటాను. రోజువారీ జీవితంలో ఫ్యాషన్లు ఫాలో అయి ఉంటాను. కాని నాకు ఇష్టమైన బట్టలు అంటే చిన్నప్పుడు నేను తొడుక్కున్న నీలి రంగు గౌనే. ఆ కథ నాకు చాలా ఇష్టం.

అప్పుడు నాకు పదేళ్లు ఉంటాయి. మా ఇంటికి ఏదో మేగజీను వచ్చేది. అందులో ఒక అడ్వర్టయిజ్‌మెంట్‌లో ఇద్దరు పాపలు ఒకే లాంటి నీలి రంగు గౌన్‌లలో నిలబడి ఉంటారు. మా అమ్మ ఆ ఫొటో చూసి' పండక్కు ఇలాంటి గౌన్లు వేయాలి మీకు' అంది నాతో మా అక్కతో. దీపావళి పండగ దగ్గర్లో ఉంది. దీపావళికి కొత్త బట్టలు తొడుక్కుని టపాకాయలు కాల్చడం ఆనవాయితీ. మా అమ్మ ఇంట్లో ఒక తెల్ల గుడ్డ ఉంటే మమ్మల్ని తీసుకుని అద్దకం దుకాణానికి తీసుకు వెళ్లింది. మేగజీన్‌లోని ఫొటో చూపించి ఆ బట్టకు అదే రంగు నీలం వేయమని చెప్పింది. అతడు తలాడించాడు. మామూలు నీలం కాదు ఇది... పర్షియన్ నీలం... అలాగే ఉండాలి అంది మా అమ్మ. అతను మళ్లీ సరే అన్నాడు. మొత్తం మీద నీలంగుడ్డ మా ఇల్లు చేరింది. ఇక గౌనుగా మారాలి.

మా అమ్మకు బట్టలు కుట్టడం ఆసక్తే అయినా పండగ బట్టలు కాబట్టి మా వీధిలో ఉండే శిక్కు దర్జీకి ఇచ్చింది. ఆయన అప్పటికే కుప్పలు తెప్పలుగా పండగ గుడ్డలు కుట్టే పనిలో ఉన్నాను. పండక్కు ఇస్తానని మాట ఇచ్చాడు. మా ఇంటి నుంచి ఆ దర్జీ షాపు కనిపిస్తుంది. నేను మా అక్క రోజూ షాపు వైపు చూసేవాళ్లం. షాపు దాకా వెళ్లి మా గుడ్డ కదిలిందో లేదో చూసేవాళ్లం.

పండగ వచ్చింది. సాయంత్రమైపోయింది. అందరూ టపాకాయలు కాల్చడం మొదలెట్టారు. మేమిద్దరం మాకు చేరని నీలి రంగు గౌన్లను తలచుకుని మొహం మాడ్చుకుని కూచున్నాం. టపాకాయలు కాల్చలేదు. ఏడూ ఎనిమిది అయిపోయింది. మా బజార్‌లో షాపులన్నీ మూత పడిపోయాయి. దర్జీ షాపు లైటు ఒక్కటే వెలుగుతూ ఉంది. ఆ తర్వాత భోజనాలు చేశాం. వీధిలో టపాకాయల మోత ఆగిపోయింది. మేము పైజామాల్లోకి మారి నిద్రపోబోతున్నాం. అప్పుడు మా ఇంటి గేటు తట్టిన చప్పుడు అయ్యింది. నేను పరిగెత్తాను ఎవరొచ్చారో అర్థమయ్యి. ఆలస్యానికి మన్నింపు కోరుతున్న ముఖంతో రెండు నీలం రంగు గౌన్లు పట్టుకుని దర్జీ.

ఓ.. మేము వెంటనే ఆ గౌన్లు తొడుక్కుని అప్పుడు పండగ మొదలెట్టాం. టపాకాయలు కాల్చి వీధి వీధంతా నిద్ర లేపాం. పదే పదే నేను ఇష్టంగా తలచుకునే జ్ఞాపకం ఇది.

●●●

మా అమ్మ అప్పుడప్పుడు పొరుగునే ఉన్న పేదపిల్లల బడికి వెళ్లి పాలు పంచి వచ్చేది. ఒకరోజు అమ్మతో పాటు నేనూ వెళ్లాను. చాలా మంది చిన్న పిల్లలు అమ్మ దగ్గరకు వచ్చి ఆమె పంచుతున్న పాలు తీసుకుని తాగి సంబర పడ్డారు. మేము తిరిగి వస్తుంటే ఒక పిల్లాడు పరిగెత్తుకుంటూ గిన్నె పట్టుకుని వచ్చాడు. 'అయ్యో... నాన్నా పాలు అయిపోయాయి. ఇంత ఆలస్యం ఏంటి?' అంటే వాడు నిరాశ నిండిన ముఖంతో 'మా ఇంట్లో గిన్నె లేదు. అమ్మ వేరే ఇంటి నుంచి తెచ్చి ఇచ్చింది' అన్నాడు.

మన దేశ పేదరికం గురించి నా మనసు మీద శాశ్వత ముద్ర వేసిన సంఘటన అది.

●●●

నాకు పద్నాలుగేళ్లు ఉండగా నా స్నేహితురాలికి మానసిక ఆరోగ్యం దెబ్బ తింది. ఆ రోజుల్లో పిచ్చి పట్టడం అంటే వారిని బహిష్కరించడమే. ఆ అమ్మాయికి అలా కావడంతో నేను చాలా డిస్టర్బ్ అయ్యాను. ప్రతి వీధిలో చాలామంది ఆడవాళ్లు అలాంటి స్థితిలో కనిపించేవారు. మేము జట్కాలో స్కూలుకు వెళుతుంటే ఒకామె మా వెనుకే పరిగెత్తేది. నాకు చాలా బాధ కలిగేది. వారికి ఏదైనా చేద్దామనే నేను అమెరికాలో సైకాలజీ చదివాను. ఇప్పటికీ నేను మానసిక ఆరోగ్యం సరిగా లేని స్త్రీల గురించి ఆలోచిస్తాను. వారికి నేటికీ సరైన వైద్యం అందడం లేదు. నేను నా కవిత్వ పుస్తకంలో ఎన్నో కవితలు మానసిక ఆరోగ్యాన్ని కోల్పోయిన స్త్రీల గురించి రాశాను. రాస్తాను.

దీప్తి నావెల్ జీవితంలోని ఇలాంటి అనేక అంశాలు 'ఏ కంట్రీ కాల్డ్ చైల్డ్‌హుడ్'లో ఉన్నాయి.

– జైపూర్ నుంచి సాక్షి ప్రతినిధి

అమృత్ పత్తి అదుర్స్!



మొదటి రెండు వరుసల మధ్య 4 అడుగులు, తర్వాత రెండు వరుసల మధ్య 6 అడుగుల దూరం చొప్పున పాటించి సాగు చేసిన పత్తి చేను





పత్తి తొలి దశలో మొక్కకు ఎక్కువగా వచ్చిన కొమ్మలు.. కాయలను చూపుతున్న రైతు విజయ్ (ఫైల్)

> ఎకరానికి 20 క్వింటాళ్ల పత్తి దిగుబడి సాధించిన ఆదిలాబాద్ జిల్లా రైతు
>
> మహారాష్ట్రకు చెందిన రైతు శాస్త్రవేత్త అమృత్‌రావు దేశ్‌ముఖ్ రూపొందించిన పద్ధతి ఇది

పత్తి దిగుబడుల పరంగా ఎకరానికి 20 క్వింటాళ్లు సాధించిన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కొల్హారికి చెందిన యువ రైతు ఫడ్ విజయ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. రెట్టింపు దిగుబడి సాధించిన విషయం ఆ నోటా ఈ నోటా తెలుసుకొని పరిసర గ్రామాల రైతులు ఆసక్తిగా పొలాన్ని చూసి వెళ్తున్నారు. సాధారణ సాగులో కొంత మందికి 6 నుంచి 8 క్వింటాళ్లు, మరికొంత మందికి 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అయితే, ఈ రైతు ఏకంగా రెట్టింపు కంటే అధిక దిగుబడి సాధించడమే రైతులను ఆకర్షిస్తోంది.

ఫడ్ విజయ్‌కు మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లా అంబోడ గ్రామంలో చుట్టాలు ఉన్నారు. ఒకసారి ఆ గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడ అమృత్ ప్యాటర్న్‌లో సాగు చేయడాన్ని గమనించాడు. దిగుబడి అధికంగా వస్తుందని ఆ రైతులు చెప్పడంతో ఆ వైపు మొగ్గు చూపాడు.

అమృత్ పద్ధతి అంటే..?

యవత్‌మాల్ జిల్లా మహాగావ్ తాలూకా అంభోద గ్రామానికి చెందిన రైతు శాస్త్రవేత్త అమృత్‌రావు దేశ్‌ముఖ్ తన క్షేత్రంలో అనేక ఏళ్ల పాటు ప్రయోగాలు చేసి ఈ సాగు పద్ధతిని రూపొందించారు. అందువల్లనే అమృత్ ప్యాటర్న్ అని పేరు వచ్చింది. ఏకంగా 50 క్వింటాళ్ల వరకు ఎకరంలో పత్తి దిగుబడి సాధించిన ఘనత ఆయనిది.

ఆదిలాబాద్ జిల్లాలో సాధారణంగా పత్తి సాగులో రైతులు మొక్కల మధ్య కొంచెం అటూ ఇటుగా ఒక అడుగు, వరుసల మధ్య 3 నుంచి 4 అడుగులు లేదా 4 నుంచి 5 అడుగుల దూరం పాటిస్తారు. అమృత్ ప్యాటర్న్‌లో మొక్కల మధ్య దూరం కచ్చితంగా ఒక అడుగు ఉండే చూస్తారు. ఒక వరుస మధ్య 4 అడుగులు, ఆ పక్కన వరుస మధ్య దూరం 6 అడుగుల దూరం పాటిస్తారు. అంటే.. మొదటి రెండు వరుసల మధ్య దూరం నాలుగు అడుగులు.. రెండు, మూడు వరుసల మధ్య ఆరు అడుగుల దూరం అనుసరిస్తారు. ఇదే తీరులో చేనంతా పాటిస్తారు. ఇదే విధానాన్ని విజయ్ అవలంభించారు.



ఏడు అడుగులు పెరిగిన పత్తి చేనులో విజయ్

> **తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి**
>
> అమృత్ పద్ధతిని అవలంభించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధ్యమవుతుంది. ఎరువులు, పురుగుల మందులు ఎక్కువగా వాడే అవసరం పడదు. కలుపు తీయడంతో పాటు ఎరువులు, మందుల ఖర్చుల్లో చాలా ఆదా అవుతుంది. అధిక సాంద్రతతో పూత, కాత రావడం జరుగుతుంది.
>
> 
>
> – సాయిప్రణీత్ (96768 83233), వ్యవసాయ విస్తరణాధికారి, కొల్హారి గ్రామం

నెల తర్వాతే ఎరువులు..

పత్తి సాగులో మొదటి నెల రోజుల పాటు ఎలాంటి ఎరువులు, పురుగుమందులు వాడలేదు. ఇలా చేయటం వల్ల మొక్కకు కొమ్మలు ఎక్కువగా వస్తాయి. విత్తిన నెల తర్వాత ఎకరాకు ఒక బ్యాగు 10:26:26 వేశారు. ఆ తర్వాత నెలలోనూ అదే మోతాదులో అదే ఎరువుతో పాటు అతి తక్కువ ధరకు లభ్యమయ్యే పురుగుల మందు వాడినట్టు వివరించారు. మూడో నెల తర్వాత 5 కేజీల సల్ఫర్, ఆ తర్వాత 25 కేజీల మెగ్నీషియం నెలకు అందిస్తే సరిపోతుందని విజయ్ తెలిపారు. తద్వారా ప్రతి మొక్కకు వచ్చే కొమ్మలైనా ప్రధాన కొమ్మ, పిల్ల కొమ్మలు చాలా తక్కువ దూరంలో వస్తాయని తెలిపారు. పూత, కాత ఎక్కువగా రావడంతో పాటు రాలిపోకుండా ఉంటాయని విజయ్ వివరించారు.

సాళ్ల మధ్య ఎక్కువ దూరం పెట్టడం వల్ల గాలి, వెలుతురు బాగా తగిలి అధిక దిగుబడి వస్తోంది. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని అనుభవపూర్వకంగా విజయ్ చెబుతున్నారు. ఎకరానికి రూ. 20 వేలు ఖర్చయ్యింది. 20 క్వింటాళ్ల పత్తి తీసిన తర్వాత మళ్లీ నీటి తడి ఇచ్చారు. ఫలితంగా మున్ముందు కూడా మరికొంత పత్తి దిగుబడి రావచ్చని విజయ్ ఆశిస్తున్నారు.

– గొడిసెల కృష్ణకాంత్ గౌడ్, స్టాఫ్ రిపోర్టర్, సాక్షి, ఆదిలాబాద్.

> **సాగు పద్ధతి మార్చుకొని అధిక దిగుబడి సాధించా...**
>
> రెండేళ్ల కింద పత్తి సాగులో ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. మహారాష్ట్రలో కొంతమంది రైతులు అవలంభిస్తున్న అమృత్ ప్యాటర్న్‌లో గతేడాది పత్తి సాగు చేశాను. కొన్ని కాయలు కూడా కుళ్లిపోయాయి. అప్పుడు 9 నుంచి 11 క్వింటాళ్ల మధ్య దిగుబడి వచ్చింది. అమృత్ విధానాన్ని పూర్తిస్థాయిలో పాటించకపోవడంతో దిగుబడి అంతకు పరిమితమైంది. రెండో ఏడాది.. గడిచిన వానా కాలంలో ఈ విధానంలో అమృత్ ప్యాటర్న్‌లో అన్ని పద్ధతులను పూర్తిస్థాయిలో అవలంభించాను. ఎకరానికి 20 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది.
>
> – ఫడ్ విజయ్ (77024 42958), ఇన్నోవేటివ్ పత్తి రైతు, కొల్హారి గ్రామం, గుడిహత్నూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా

సాగుబడి
శ్రావణ కార్తె
జనవరి 24 నుంచి

మొబైల్ ఈవీ కూరగాయల కూలర్!

● తెలంగాణ నాబార్డ్ తోడ్పాటుతో రూపొందించిన పుణే స్టార్టప్ రుకార్ట్
● రైతులు, ఎఫ్.పి.ఓ.ల ఆదాయం 150% పెరిగే అవకాశం



చిన్న, సన్నకారు కూరగాయలు, పండ్ల రైతుల ఆదాయం పెంపొందించే లక్ష్యంతో మహారాష్ట్ర పుణేకు చెందిన నలుగురు ఐఐటీయన్లు 'రుకార్ట్' పేరిట స్టార్టప్ సంస్థను స్థాపించి ఏ రకమైన విద్యుత్తు అవసరం లేని కూరగాయలు, పండ్లను నిల్వ ఉండే కూలర్‌ను రెండేళ్ల క్రితమే రూపొందించారు. ఇప్పుడు విద్యుత్ బ్యాటరీతో నడిచే వ్యాన్‌కు సబ్జీ కూలర్‌ను నాబార్డ్ తోడ్పాటుతో అనుసంధానించారు.

సబ్జీ (కూరగాయల) కూలర్‌లో వంద కిలోల ఆకుకూరలు, పువ్వులు, కూరగాయలను 4 నుంచి 6 రోజులు తాజాదనం పోకుండా నిల్వ చేయవచ్చు. అందుకు ఈ సబ్జీ కూలర్‌కు కావాల్సింది రోజుకు 20 లీటర్ల నీరు మాత్రమే. ఎటువంటి విద్యుత్తూ అవసరం లేదు. పర్యావరణ అనుకూలమైన 'మెరుగైన ఆవిరి శీతలీకరణ' ఆధారిత ఆటోమైజ్డ్ కోల్డ్ స్టోరేజీని రుకార్ట్ సంస్థ అందిస్తోంది.

ప్రత్యేక మెటల్‌తో తయారు చేసిన సబ్జీ కూలర్ గోడలోకి నీరు పోయాలి. బయటి వాతావరణంలో వేడి వల్ల ఈ నీరు ఆవిరవుతూ లోపలి కూరగాయలకు చల్లదనాన్నిస్తుంది. ఇది ఉద్యాన ఉత్పత్తులను తాజాగా నిల్వ ఉంచడానికే కాదు.. అరటి, నిమ్మ, మామిడి, బొప్పాయి మొదలైన పండ్లను సహజంగా మగ్గబెట్టే గదిగా కూడా పనిచేస్తుందని తయారీదారులు చెబుతున్నారు.



సబ్జీ కూలర్ అరెకరం కూరగాయల లేదా పండ్ల తోట ఉన్న రైతుకు లేదా తన ఉత్పత్తులను నేరుగా అమ్ముకునే రైతుకు అనుకూలంగా ఉంటుంది. దీన్ని పొలం దగ్గర లేదా ఇంటి దగ్గర లేదా మార్కెట్‌లో ఆరుబయట, గోదాములలో సులువుగా ఏర్పాటు చేసుకోవచ్చు. 5 రాష్ట్రాల్లో రైతులు, బెంగళూరులోని సహజ సమృద్ధ ఆర్గానిక్ ప్రొడ్యూసర్స్ కంపెనీ, ఏలూరులోని హరిత మిత్ర వంటి ఎఫ్.పి.ఓ.లు, రిటైల్ అమ్మకందారులు ఇప్పటికి 425 సబ్జీ కూలర్లను ఉపయోగిస్తున్నారు.

మొబైల్ కూలర్‌తో మరింత ఆదాయం

తెలంగాణ నాబార్డు ఆర్థిక తోడ్పాటుతో రుకార్ట్ సంస్థ విద్యుత్ బ్యాటరీతో నడిచే మొబైల్ సబ్జీ కూలర్ వ్యాన్‌ను రూపొందించింది. సిద్దిపేట జిల్లా ములుగులోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్.పి.ఓ.)లో ఈ నెల 23న దీన్ని ఆవిష్కరించారు. తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకొనే రైతులు, ఎఫ్.పి.ఓ.ల ఆదాయాన్ని 150% పెంపొందిస్తుందని మొబైల్ ఎలక్ట్రిక్ సబ్జీకూలర్ వ్యాన్ దోహదపడుతుందని రుకార్ట్ వ్యవస్థాపకుల్లో ఒకరైన వికాస్ ఝా తెలిపారు.

మొబైల్ సబ్జీ కూలర్ పూర్తి చార్జింగ్‌తో గంటకు 25 కి. మీ. వేగంతో వంద కి.మీ. నడుస్తుంది. 350 కిలోల వరకు బరువు మోస్తుంది. కూరగాయలు, పూలు, ఆకుకూరల రంగు, తాజాదనం, దృఢత్వాన్ని కాపాడుతుంది. వృథాను 15% అరికడుతుంది. దీనిపై పెట్టే పెట్టుబడిని 7 నెలల్లోనే తిరిగి రాబట్టుకోవచ్చని వికాస్ ఝా వివరించారు. వివరాలకు.. 88790 49787, 88956 341918.

మార్చి నుంచి మెత్తళ్ల/పరిగెల సీడ్ సరఫరా



విటమిన్ 'ఎ' తదితర పోషకాలు పుష్కలంగా ఉండే చిరు చేపలు మెత్తళ్ల (పరిగెల) విత్తనోత్పత్తిలో శాస్త్రవేత్తలు సాధించిన విజయం గురించి ఈ నెల 10న 'సాక్షి సాగుబడి' కథనం ద్వారా తెలుసుకున్నాం కదా. మెత్తళ్ల సీడ్ మనకు ఎప్పటికి చేతికి అందుతుందీ అని పలువురు రైతులు ఆత్రుతను వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో సీడ్ ఉత్పత్తి చేసిన హేచరీని 'సాక్షి' ఫోన్ ద్వారా సంప్రదించింది. మార్చి నెల నుంచి సీడ్‌ను విక్రయిస్తామని ఒడిషాలోని బిస్వాల్ ఆక్వా ఫామ్ అండ్ హేచరీ అధిపతి సౌరబ్ కుమార్ బిస్వాల్ 'సాక్షి'కి తెలిపారు. జగత్సింగ్‌పూర్ జిల్లా తులంగ గ్రామంలో ఈ హేచరీ ఉంది. భువనేశ్వర్ నగరానికి 100 కి.మీ. దూరంలో తారాదీప్ వెళ్లే మార్గంలో తులంగ ఉంటుంది. మెత్తళ్ల ఫిష్ స్పాన్ (50–60 గంటల వయసున్న పిల్లలు)ను మార్చి మొదటి వారం నుంచి రైతులకు విక్రయిస్తారు. లక్ష స్పాన్ ధర రూ. 1,500. ఫ్రై (10–15 రోజుల పిల్లలు)ని మార్చి 15 నుంచి సరఫరా చేస్తారు. వెయ్యి ఫ్రై ధర రూ. 200. ఆగస్టు–సెప్టెంబర్ వరకు మెత్తళ్ల సీడ్ ఉత్పత్తి, సరఫరా జరుగుతుంది. పాలిథీన్ బ్యాగ్‌లలో చేప పిల్లలను ఆక్సిజన్‌తో పాటు నింపి సిద్ధం చేసిన తర్వాత 30 గంటల్లోగా గమ్యం చేర్చాలని బిస్వాల్ తెలిపారు. రోజూ ఆంధ్రప్రదేశ్‌కు 10–15 ఇన్సులేటెడ్ వ్యాన్లు వెళ్తూ ఉంటాయని, వాటిలో మోల సీడ్‌ను తరలించవచ్చన్నారు. ఇతర వివరాలకు.. 93376 62527.

26 నుంచి సేంద్రియ సాగు, విలువ జోడింపుపై 3రోజుల శిక్షణ

సేంద్రియ సాగు విధానం, అందుకు అవసరమైన కషాయాలు, మిశ్రమాల తయారీతోపాటు రైతులు పండించిన పంటలకు విలువ జోడింపుపై ఈ నెల 26, 27, 28 తేదీలలో గుంటూరు జిల్లా పుల్లడిగుంట దగ్గర కొర్నెపాడు గ్రామంలోని రైతు శిక్షణా కేంద్రంలో రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో 3 రోజుల రైతు శిక్షణా కార్యక్రమం జరగనుంది. ఉ. 10 నుంచి సా. 5 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన రైతులు 97053 83666, 95538 25532 ఫోన్ నెంబర్లలో తప్పక రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. భోజనం, వసతి సదుపాయం ఉంది. ముందుగా రిజిస్టర్ చేసుకున్న 30 మంది ఏపీ రైతులకే ఈ అవకాశం.

నిర్వహణ: పంతంగి రాంబాబు, సాగుబడి డెస్క్